RNI NO.TELTEL/2023/90455

TV 4 తెలుగు

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక : 102 మంగళవారం ఫిబ్రవరి4 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# సూర్యాపేట లో జోరు గా రిజిస్ట్రేషన్ ల దందా ..!

**-సూర్యాపేట లో రిజిస్ట్రేషన్ అంటే చాలా ఖరీదైనా పని...?**
**- ఏ భూమికీ ఐనా రిజిస్ట్రేషన్ తథ్యం ..!**
**-సీలింగ్, అసైండ్ ల్యాండ్ అంటూ ఏ భూమి ఐనా రిజిస్ట్రేషన్ ..?**
**-ఎన్నో అక్రమ రిజిస్ట్రేషన్ లకు అడ్డాగా సూర్యాపేట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ..?**
**- డాక్యుమెంట్ రైటర్ల చేతిలో సబ్ రిజిస్టర్ ..?**
**-వసూళ్లకు అడ్డగా మారిన సూర్యాపేట రిజిస్ట్రేషన్ కార్యాలయం..?**
**-పూర్తి ఆదారాలతో " మన ప్రజా ప్రతినిధి దినపత్రిక" లో వరుస సంచలనాత్మక కథనాలు**




స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం 2 పిబ్రవరి : రిజిస్ట్రేషన్ శాఖ రోత పుట్టించే శాఖగా తయారైంది. అక్కడ అంతా డాక్యుమెంట్ రైట్లర్లదే హవా వారు ఎంత చెబితే అంత నడవడాల్సిందే కాదు అని నేరుగా వెళితే అంతే గతి ఆ పని కాదు కథ ఏ పని కాకుండ అవ్వకుండా చెయ్యడమే అధికారులు తీరు. వివరాల్లోకెళ్తే సూర్యాపేట సబ్ రిజిస్టార్ కార్యాలయం వసూళ్లకు అడ్డాగా మారింది. అధికారుల నుంచి కిందిస్థాయి ఉద్యోగుల వరకు తిలా పాపం తలా పిడికెడు అనేలా వ్యవహరిస్తున్నారు. సూటు బూటు వేసుకునే వారికి ఒక రేటు, పంచ కట్టు అమాయకులకు ఒక రెటులా వ్యవహరిస్తున్నారు. సూటు బూటు వేసుకొని ఎవరైనా కార్యాలయానికి వస్తే ఆ కార్యాలయ సిబ్బంది చేసే మర్యాదలు చూస్తే మతి పోవాల్సిందే. అక్కడ అంతా డాక్యుమెంట్ రైటర్లు పెట్టిన రేటుకే కట్టుబడి వుండాల్సిందే. డాక్యుమెంట్ రైటర్లు నుంచి ఒక డాక్యుమెంట్ సబ్ రిజిస్ట్రార్ చేతికి చేరింది అంటే ఆ డాక్యుమెంట్ వాస్తవమా? కాద? అనేది కూడ చూడరు ఫటా ఫట్ పని జరిగిపోతుంది. కార్యాలయం మాటున దుకాణాలతో కల కల




లాడుతూ ఆన్లైన్ లొసుగుల తో వివాదం ఉంటే ఓ రేటు లేకుంటే మరో రేటు బహిరంగంగానే ఫిక్స్ చేసుకుంటూ పని చేస్తుంటారు. ఇదంతా ఇలా వుంటే సబ్ రిజిస్ట్రార్ ఓ రూల్ కూడ పెట్టుకున్నారు అని బహిరంగ చర్చించుకోవడం అక్కడ విశేషం. సబ్ రిజిస్టర్ పెట్టుకున్న సొంత రూల్స్ తెలవక నేరుగా పేపర్స్ తీసుకొని వెళితే మరి తిప్పలు తప్పవు . కార్యాలయంలో అంతా అవినీతే ? కార్యాలయం సిబ్బంది సైతం భారీగా చేతివాటం చూపించడం అంతా మా ఇష్టం అన్న వ్యవధిలో ఇంత అవినీతి నడుస్తున్న కూడ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా పర్యవేక్షణ చేపడుతున్నారు. ప్రజలు తమ భూ స్థలాన్ని వ్యవస్థలో అత్యంత పటిష్టమైన స్థిరాస్తి భద్రత కోసం ఏర్పాటు చేయబడిన విధానం రిజిస్ట్రేషన్ విధానం. ఈ రిజిస్ట్రేషన్ విధానంలో ఓ వ్యక్తి తనకంటూ వున్న సొంత అస్తిని ప్రభుత్వ రాజముద్రతో సగర్వంగా తనదంటూ చెప్పుకునేందుకు చేయబడిన ఈ రిజిస్ట్రేషన్ విధానంలో తన భూమి రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వానికి పన్ను చెల్లిస్తూ ఈ భూమి నాది అంటూ రిస్జిస్ట్రేషన్ కొరకు వస్తె ఇది లేదు అది లేదు అంటూ చిరాకు పడుతుంటారు. ముడుపులు చెల్లించినట్లయితే ఒకలాగా లేనిచో మరోలాగా వ్యవహరించడం ఇక్కడ విశేషం. అది ఏమి తెలవని అభాగ్యులు వారి చెప్పే ప్రాసెస్ తెలవదు అంటు మబ్బుగా చూసి అయ్యా మీరు ఏం అయినా చేయండి అన్నది మొదలు ప్రభుత్వానికి సంబంధించిన పలు పన్నులు చెల్లించినప్పటికీ డాక్యుమెంట్ చార్జెస్ అని అది తక్కువ అయింది ఇది తక్కువ అయింది అని ముచ్చేమటలు పెట్టిస్తారు. నిస్సహాయతలో వున్న ఆ బాధితులు తప్పక కార్యాలయ సిబ్బందికి సైతం ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితి. అదే ఎవరైనా వెంచర్ యజమాని వస్తే మాత్రం గంటలు గంటలుగా కూర్చో పెట్టుకొని పనులు చక చక చేసి తనదేనంటూ చేసి పంపుతారు. రాజ్యాంగంలో అందరూ సమానులే అని మరి ఇంకెప్పుడు గుర్తిస్తారో. రిజిస్ట్రేషన్ శాఖకి రోత పుట్టిస్తున్నారని, ప్రభుత్వానికి తలంపులు తెచ్చేలా సూర్యాపేట సబ్ రిజిస్టర్ కార్యాలయం వసూళ్లు దందా ఉందని పలువురు పేర్కొంటున్నారు. ( వేచి చూడండి మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఎపిసోడ్ 2 లో అక్రమవసూళ్ళ వివరాలు త్వరలో మీ ముందుకు )

# లక్షల్లో జీతం ఆపై అక్రమ వసూళ్లు..?

**వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ లో 500 కొడితేనే రైట్ టు రైట్ లేదా లారీ డ్రైవర్లకి తప్పని తిప్పలు ...?**
**వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ అధికారులకి ఎందుకు ఇంత స్వేచ్ఛ ... లక్షల్లో జీతం ఆపై అక్రమ వసూళ్లు..?**
**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నిఘా వ్యవస్థ నిద్రపోతుంది అని బహిరంగంగానే తెలుగు రాష్ట్రాల లారీ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు ...?**
**వాహనదారులను జలగల్లా పిలుస్తున్న వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ సిబ్బంది ...?**
**తిలా పాపం తలా పిడికెడు అన్నట్లుగా వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ అక్రమ వసూళ్లలో రాష్ట్ర స్థాయి రవాణా శాఖ అధికారులకు సైతం వాటాలు ఉన్నట్లు గుసగుసలు...?**




స్టేట్ బ్యూరో ఫిబ్రవరి 2 (మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక) :వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ లో 500 కొడితేనే రైట్ టు రైట్ లేదా లారీ డ్రైవర్లకి తప్పని తిప్పలు .ఆమ్యామ్యాలా మత్తులో జోగుతున్న ఆర్టిఏ సిబ్బంది లక్షల్లో జీతం ఆ పై అక్రమ వసూళ్లు తిలా పాపం తలా పిడికెడు అన్నట్లుగా వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ అక్రమ వసూళ్లలో రాష్ట్ర స్థాయి రవాణా శాఖ అధికారులకు సైతం వాటాలు ఉన్నట్లు గుసగుసలు. పైసా వసూల్...? దారిదోపిడి దొంగలను తలపిస్తున్న డబ్బులు వసూలు చేసేందుకు తమకు ఏదో ఉద్యోగం ఇచ్చినట్లుగా వ్యవహరిస్తున్న చెక్ పోస్ట్ అధికారులు తీరు అడ్డగోలుగా వాహన యజమానుల వద్ద దారిదోపిడికి పాల్పడుతున్న చెక్ పోస్ట్ అధికారుల ఉదంతమిది అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన వారే అవినీతి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని కాపాడుతున్న వైనమిది ఏకంగా జాతీయ రహదారి పక్కనే. ఈ రకంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కనీసం అటువైపు కన్నెత్తి చూడని సంబంధిత ఉన్నతాధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి నిబంధనలు పాటించని వారి నుంచి



జరిమానా వసూలు చేసే ప్రభుత్వ ఖజానాకి జమ చేయాల్సిన అధికారులు తమ జేబులు నింపుకుంటున్న తీరు చర్చనీయాంశంగా మారింది తిలపాపం తలా పిడికెడు అన్నట్లుగా అక్రమంగా దండుకుంటున్న వాటిలో కొంత బాగాన్ని ఉన్నతాధికారులకు సైతం చేరవేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం . ఇప్పటికైనా వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ అక్రమవసూళ్లపై నిఘా వ్యవస్థ సంబంధిత జిల్లా అధికారులు తక్షణమే వాంకిడి ఆర్టిఏ చెక్పోస్ట్ పై ఏసీబీ విజిలెన్స్ అధికారుల నిగా పెట్టి ఈ అక్రమవసూళ్ళకి పాల్పడుతున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలుగు రాష్ట్రాల ఇటు మహారాష్ట్ర లారీ డ్రైవర్లు కోరుతున్నారు

# ఉరి వేసుకొని యువకుడు మృతి




మనప్రజాప్రతినిధి కొండపాక మండల్:కొండపాక గ్రామానికి చెందిన మార్కంటి ప్రశాంత్ వయస్సు 29 బీఈడీ పూర్తి చేసి వ్యవసాయం చేస్తూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు, శనివారం రాత్రి మళ్లీ వస్తానంటూ ఇంట్లో చెప్పి బయటకు వెళ్లాడని తెలిసింది. ఆదివారం ఉదయం రోజు వారిగానే ప్రశాంత్ తండ్రి మార్కంటి ఎల్లయ్య పొలం వద్ద ఉన్న పశువులకు పాలు పితకడానికి వెళ్లగా అక్కడ చింత చెట్టుకు చీరతో ఉరి వేసుకున్న కొడుకు ప్రశాంత్ కనిపించాడని, వెంటనే కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు తెలిపి వారు రాగానే కొడుకు ప్రశాంత్ ఫోన్ చెక్ చేయగా ఒక అమ్మాయిని ప్రేమించి, ప్రేమ విఫలమవగా మనస్థాపం చెంది నా కొడుకు మృతి చెందాడ,లేదా ఇంకేమైనా కారణం ఉందా అని ఎంక్వైరీ చేసి తెలపాలని మృతుని తండ్రి కోరగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్టు కుకునూరుపల్లి పోలీసులు తెలిపారు.

# విశ్వశాంతి లో వసంత పంచమి వేడుకలు

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి: బ్రహ్మ దేవుని భార్య, జ్ఞానమునకు ప్రతీక సరస్వతి దేవి. సరస్వతి దేవి సర్వవిద్యలకు నిలయం.విశ్వశాంతి విద్యాలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.





సరస్వతీ నమస్తుభ్యం.. వరదే కామరూపిణి,విద్యారంభం కరిష్యామి అంటూ..సరస్వతీ శ్లోకాలు ఆలపించారు. అజ్ఞానాన్ని పోగొట్టి జ్ఞానాన్ని నింపమని వాక్కు, బుద్ధి ,వివేకం, విద్య కళలు, విజ్ఞానం...వీటన్నిటికీ అది దేవత అయిన సరస్వతీ దేవిని పూజించారు.సరస్వతి శ్లోకాలకు చిన్నారులు నృత్యం చేశారు.పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కామెంట్స్



వేంసూరు//మనప్రజాప్రతినిధి:20 ఏళ్లు శాసనసభ్యుడిగా ఉన్న రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయలేదు.సవాల్ విసిరి బిఆర్ఎస్ నాయకులను తెల్లవారుజామున అరెస్ట్ చేయటం కరెక్ట్ కాదన్నారు తమ వద్ద ఉన్నవన్నీ చెపితే తట్టుకోలేరు ప్రతిపక్షం తరుపున గొంతు ఎత్తుతాం అని అన్నారు.క్యాబినెట్ మినిస్టర్ తుమ్మల సైతం గతం లో అధికారిక సభలో సత్తుపల్లి కల్చర్ ఇలాంటి కాదని,కోడి పందేలు పెట్టవద్దని హెచ్చరించారు అన్నారు.గంగారం లో కోడి పందేల లో పట్టుబడ్డ వారు, హైద్రాబాద్ లో గంజాయిలో పట్టుబడ్డ వారెవరో అందరికీ తెలుసు అన్నారు బిఆర్ఎస్ నేతల అరెస్ట్ తో మిస్ ఫైర్ అయిందని గ్రహించిన పోలీస్ లు డ్రామా ఆడుతూ కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేశారు అన్నారు.తామేప్పుడు భౌతిక దాడులకు పాల్పడలేదు.. ప్రజాస్వామ్య బద్ధంగానే పోరాటాలు, విమర్శలు ఉంటాయి అన్నారు.సవాల్ విసిరి మమ్మల్ని అరెస్ట్ చేయించటం కరెక్ట్ కాదు అని అన్నారు.అరెస్ట్ చేయమన్న నాయకత్వమే పోలీస్ వారిని ప్రశ్నించటం ఏంటో పోలీస్ వారే అర్థం చేసుకోవాలి అని అన్నారు.గ్రామ సభలను ప్రజలే అడ్డుకున్నారు అని అన్నారు.ఫ్లెక్సీ ల ద్వారా ఎదిగిన నాయకులం కాదు. అని అన్నారు

# తొమ్మిది మంది ప్రొబేషనరీ ఎస్సైలకు పోస్టింగ్



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం తొమ్మిది మంది ప్రొబేషనరీ సబ్-ఇన్స్పెక్టర్లకు (సివిల్) ఐదు నెలల శిక్షణలో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్లను కేటాయిస్తూ.. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ట్రైనీ ఎస్సైలుగా శిక్షణ పూర్తి చేసుకొని ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కు రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. అప్పగించిన శాఖపరమైన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని అకాంక్షించారు.బదావత్ హరి కృష్ణ - ఖమ్మం రూరల్ మెడమ్ తేజస్వర్ రెడ్డి -రఘునాథపాలెం గడ్డాల అశోక్ కుమార్ - సత్తుపల్లి రామకృష్ణ పోడిలి - ఖమ్మం వన్ టౌన్ వెంపతి పవన్- వైరా కొండా సురేష్ -ఖమ్మం త్రీ టౌన్ భనోతు వెంకటేష్ - తల్లాడ వానంపల్లి రమేష్ - ఖమ్మం టూ టౌన్ సైని నావితా - ఖానాపురం హావేలి

# కల్లు గీత కార్మికులను కలిసిన మోటివేషన్ స్పీకర్

మనప్రజాప్రతినిధి//జహీరాబాద్: కల్లు గీత కార్మికులను కలిసిన మోటివేషన్ స్పీకర్ మరియు డైరక్టర్ ప్రకాష్ కల్లు గీత కార్మికులను కలిసి వారి పని తనం గురించి తెల్సుకొని వారు పడే కష్టం అంత ఇంత కాదు పొట్ట కూటి కోసం ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని తాటి చెట్లు ఎక్కి కల్లు గీస్తూ జీవించే గీత కార్మికుల బ్రతుకులు చాలా ప్రమాదం అని తెలిసి కూడా కుటుంబం కోసం వారి వృత్తిని న్యాయం చేస్తున్నా వారికి మోటివేషన్ స్పీకర్ మరియు డైరక్టర్ ప్రకాష్ అభినందించారు.



# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు కేటాయించింది

## గాడిద గుడ్డు -గుండు సున్నా



నత్తుపల్లి//మనప్రజాప్రతినిధి:దేశ ప్రధాని మోదీ నేతృత్వంలో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపులు లేకుండా గాడిదగుడ్డు గుండు సున్నా లను మిగిల్చి నిరాశపరిచిందని సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ నాయకుడు చీళ్ళ నాగేశ్వరరావు పసల ఏడుకొండలు ఒక ప్రకటనలో విమర్శించారు. అసెంబ్లీలో రెండు స్థానాల్లో ఉన్న బిజెపిని ఎనిమిది స్థానాల్లో పార్లమెంట్లో నాలుగు స్థానాలు ఉన్న బిజెపిని ఎనిమిది స్థానాల్లో గెలిపించి తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి తెలంగాణ ప్రజలు బిజెపికి ఊపిరి పోసినప్పటికీ మోడీ పాలనలో ఏ సంవత్సరము చూసిన ఒక పైసా విధాల్చడం లేదు కేటాయింపులు జరగడంలేదని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ లు కనీస ప్రయత్నం చేయకపోగా మళ్లీ సమర్థించుకోవాలనుకోవడం సిగ్గుచేటని వారు చురకలనిటించారు ఎప్పటికైనా కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే తప్ప తెలంగాణకు బడ్జెట్లో న్యాయం జరగదని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# లక్షల డప్పుల వెయ్యి గొంతుకల

## వాల్ పోస్టర్ల విడుదల



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ హైదరాబాదులో ఈనెల 7న జరిగేది లక్షల డప్పుల 1000 గొంతుకల కార్యక్రమాన్ని వియవంతం చేయడానికి సంఘాలకు ,పార్టీలకు అతీతంగా వాల్ పోస్టర్ల ఆవిష్కరణ సిద్ధిపేట హెడ్ కోటర్ లో బ్లాక్ ఆఫీస్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద హైదరాబాదులో ఈనెల 7న ఎల్బీ స్టేడియం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి చుంచు రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ఈరోజు పార్టీలకు సంఘాలకు అతీతంగా వాల్ పోస్టర్ల ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుర్రాల శ్రీనివాస్ మాదిగ మరియు బయ్యారం ఇస్తారి మాదిగ పెద్ద మాతర్ బాబు మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సామ్రాట్ ప్రకాష్ మాదిగ, జువ్వన కనకరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి ముక్క పల్లి రాజు మాదిగ, కళా మండలి ఉపాధ్యక్షుడు బక్రీ చెప్పాలా అశోక్ మాదిగ, సడిమెల కనకయ్య మాదిగ, బెల్ల రాములు మాదిగ, దెబ్బేట శ్రీనివాస్ మాదిగ, రోమాల బాబు మాదిగ, రామచంద్రం ఎంపీపీ, గుడి కందుల నరేష్ మాదిగ, బయ్యారం యాదగిరి మాదిగ, ముత్యాల యాదగిరి మాదిగ, జుట్టు రజినీకార్ మాదిగ, మరియు మాదిగ ఉప కులాలు పాల్గొనడం జరిగింది

# బడ్జెట్లో ఉమ్మడి మెదక్ జిల్లాకు..

## మోదీ ప్రభుత్వం చిల్లిగవ్వ ఇవ్వలేదు



మనప్రజాప్రతినిధి//అందోల్: కేంద్ర బడ్జెట్లో ఉమ్మడి మెదర్ జిల్లాకు మోదీ ప్రభుత్వం చిల్లిగవ్వ ఇవ్వలేదని, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ 2025 26 ఆర్థిక సంవత్సరానికి శనివారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉమ్మడి మెదక్ జిల్లాకు ఎలాంటి నిధులు కేటాయించలేదని రాష్ట్ర. కో-ఆర్డినేటర్ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జి యూత్ కాంగ్రెస్ నాయకులు జలీల్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొత్త రైల్వేలైన్లు, మెట్రో విస్తరణ, నిమ్, ఆర్ఆర్ఆర్, మెడికల్ డివైజ్ పార్కుకు నిధులు వస్తాయని ప్రజలు ఆశించారని, కానీ, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ప్రత్యేకంగా ఎలాంటి నిధులు కేటాయించలేదన్నారు. బడ్జెట్లో తెలంగాణ పేరును ఎక్కడ కూడా ప్రత్యేకంగా ప్రస్తావించలేదని, మెట్రో నిధుల విషయంలో కేంద్రంపై రాష్ట్రం ఎన్నో ఆశలు పెట్టుకుందని, ఈ నిధుల ద్వారా ప్రాజెక్టును ముందుకు తీసు కెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ సంస్థలు లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే. మెట్రో రెండో దశను చేపట్టాలని సీఎం ఆలోచన చేశారని, ఈ మేరకు ప్రధానికి వినతి సత్రం కూడా అందజేశారని ఆయన గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగానే 2014-15 సంవత్సరం బడ్జెట్లో కేటాయించిన రూ. 86 వేల కోట్లు మాత్రమే 2015-16 సంవత్సరంలో కూడా అంటే రూపాయి కూడా పెంచకుండా కేటా యించడంపై ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. దేశవ్యాప్తంగా 740 జిల్లాలలో 7,18,692 గ్రామాలలో 14.5 కోట్ల ఉపాధి హామీజాబ్ కార్డులు కలిగిన కుటుంబాలకు ఈ బడ్జెట్ వల్ల పనులు కల్పించలేక కూలీలుఇబ్బందులకు గురికాక తప్పదన్నారు. ప్రతి కుటుంబానికి సంవత్సరంలో 100 రోజుల పని దినాలకు కేవలం 41 రోజులు మాత్రమే కల్పించి ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం ఉల్లంఘిస్తూ ఎత్తివేతకు కుట్రలు చేస్తుందన్నారు. బడ్జెట్ సవరించి రూ. 3 లక్షల కోట్లు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి 10 వేల కోట్లు రేటా యించాలన్నారు. ప్రస్తుతం కూలీలకు అమల పుతున్న 2 లక్షల ప్రమాద బీమాను రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. రైతు బీమా లాగా కూలి బీమా పథకం అమలు చేయాలని ఆయన కోరారు.

# నలభైరెండు పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను
## అభినందించిన పోలీస్ కమిషనర్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం తెలంగాణ రాష్ట్ర 3 వ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో 42 పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. కరీంనగర్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జనవరి 28 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు జరిగిన క్రీడాపోటీల్లో 29 క్రీడాంశాలకు 20 పోలీస్ జోన్‌ల నుంచి సుమారు 2400 క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు. కరీంనగర్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోని 12 వేదికల ద్వారా ఈ క్రీడాపోటీలను నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, హ్యాండ్ బాల్, రెజ్లింగ్, షటిల్, బ్యాడ్మింటన్, జూడో, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, షటిల్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్ తదితర పోటీలు పతకాలు సాధించారు. ఓవరల్ చాంపియన్ షిప్ మూడవ స్దానంలో భద్రాద్రి జోన్ నిలిచింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...ఇదే క్రీడస్ఫూర్తిలో జాతీయ స్ధాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో పతకాలు సాధించాలి అకాంక్షించారు. పోలీసు ఉద్యోగమనేది ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, ఒత్తిడిని అధిగమించేందుకు ఇలాంటి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. మహిళా ఉద్యోగులు సైతం రాష్ట్ర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని పతకాలు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, విజయబాబు, ఏసీపీ (ఏఆర్) నర్సయ్య, సుశీల్ సింగ్ పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం


మనప్రజాప్రతినిధి//నకిరేకల్: నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం అక్కనపల్లి గ్రామానికి చెందిన మంద దశరథ అనారోగ్యం కారణంతో మరణించడంతో అక్కనపల్లి గ్రామానికి వెళ్లి తన ఇద్దరు పిల్లని దగ్గర తీసుకొని వారితో మాట్లాడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ ఈ విధంగా మాట్లాడుతూ కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటానని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ. బట్ట శీను మాదిగ. కారుపాటి నాగర్జున. కారుపాటి అంబేద్కర్. లోడే బద్రి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగి



-చేసిన డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్

# బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం







మనప్రజాప్రతినిధి// అన్నమయ్య జిల్లా:అన్నమయ్య జిల్లా జనసేన పార్టీ అభిమాని... కువైట్ లో.. మన భారతదేశ అభిమాని.. జీలకర్ర మురళి రాయల్.. ఆయనకు తగిన సహాయ. ప్రతి ఒక్కరిని ఇలాగే ఆదుకుంటున్న మన తెలుగు బిడ్డ జీలకర్ర మురళి రాయల్ ఆంధ్ర ప్రదేశ్ అన్నమయ్య జిల్లా... నందలూరు మండలం కుంపినిపురం గ్రామం (మిద్దిలి )లో రేపు నెల అనగా పిబ్రవరి 5వ తేదిన జరగబోయే బ్రమోత్సవాలు భాగంగా బండలాగుడు పోటీలకు 4వ బహుమతి గా 20 వేలు రూపాయలు విరాళం అందించిన మీ జిలకర మురళి రాయల్.జనసేన పార్టీ అన్నమయ్య జిల్లాఇండియన్ ఎంబసి తెలుగువారి సేవకులు కువైట్

# చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే




మనప్రజాప్రతినిధి//హాలియా:హాలియా మున్సిపాలిటీ, ఇబ్రహీంపేట 1వ వార్డుకు చెందిన పేరూరి కొటయ్య ఇటీవల గుండెపోటుతో మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు యడవల్లి మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో చాపల సైదులు, సురబి రాంబాబు, చాపల వెంకన్న, చాపల మహేష్, జాల సైదులు,నాదేండ్ల నర్సింహా, గోగు అచ్చాలు, గోగు నవీన్, నల్లబోతు బాలయ్య, లింగాల రాంబాబు, లింగాల మహేష్, నల్లబోతు శంకర్,నల్లబోతు కాశయ్య తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



మనప్రజాప్రతినిధి//హాలియా:హాలియా మున్సిపాలిటీ, 1వ వార్డు, ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త లింగాల సత్యం గారు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారు భారత రాష్ట్ర సమితి పార్టీ యొక్క క్రియాశీలక సభ్యత్వం పొందడం వలన వారికి మంజూరైన బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును ఈరోజు నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ?2,00,000/- (రెండు లక్షల రూపాయల) చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యడవెల్లి మహేందర్ రెడ్డి, చాపల సైదులు, సురబి రాంబాబు, చాపల వెంకన్న, చాపల మహేష్, జాల సైదులు,నాదేండ్ల నర్సింహా, గోగు అచ్చాలు, గోగు నవీన్, నల్లబోతు బాలయ్య, లింగాల రాంబాబు, లింగాల మహేష్, నల్లబోతు శంకర్,నల్లబోతు కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్



మనప్రజాప్రతినిధి//పెద్దవురా:పెద్దవురా మండలం, పెద్దగూడెం గ్రామపంచాయతీ, చిన్నగూడెం గ్రామానికి చెందిన కట్టేబోయిన నర్సయ్య గారు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవ శాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. విషయాన్ని తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జాటావత్ రవి నాయక్, సైదిరెడ్డి, నల్లమెట్టి చెన్నయ్య,బిక్షం, వెంకటయ్య, శకర్,రాగం లింగయ్య,నడ్డి రామచంద్రు, చిన్నపాక రమేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ లో ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మ దహనం..

**-బడ్జెట్ లో తెలంగాణకు నిధులు కేటాయింపు చేయకపోవడంపై నిరసన**

**-ఆందోళనలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,**

**- టీపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి , మహిళా జిల్లా అధ్యక్షురాలు,**



మనప్రజాప్రతినిధి//చేగుంట: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడంపై కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను నర్సాపూర్ లో దహనం చేశారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. తెలంగాణ నుంచి బిజెపికి చెందిన కేంద్ర మంత్రులు ఉన్న బడ్జెట్ తీసుకురావడంలో విఫలమయాలని వారు ఆరోపించారు. తెలంగాణకు నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు నిధులు రాకపోయినా నోరు ఇవ్వడం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై ప్రజలకు తెలిపేందుకే నిరసన కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గం లో ఉన్న వివిధ మండలలా అధ్యక్షులు, చేగుంట మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, వివిధ సంఘాల జిల్లా నాయకులు, మండల నాయకులు, సినియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు

# ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్, డిఆర్వో ఏ. పద్మజ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణికి సంబంధించి వచ్చిన ప్రతి అర్జీనీ పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని అన్నారు. రఘునాథపాలెం మండలం చింతగట్టు రెవెన్యూ గ్రామానికి చెందిన కే. ద్రౌపది గ్రామంలో తనకు ఒక ఎకరం 15 గుంటల వ్యవసాయ భూమి ఉందని, ఆ భూమికి రైతు భరోసా డబ్బులు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, గ్యాస్ సబ్సిడీ డబ్బులు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు జమ కాగా, బ్యాంకు వారు ఆ డబ్బులను రుణం క్రింద నిలిపివేయడం జరిగిందని, ఆ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తూ వెంటనే పరిశీలించి సమస్య పరిష్కరించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.




రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన సి.హెచ్. మట్టయ్య తనకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ లో పేరు తప్పుగా నమోదయిందని, దీని వల్ల తనకు ఫించన్ రావడం లేదని, తనకు ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరం విడిఓస్ కాలనీకి చెందిన ఎస్. ప్రసాద్ రెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తనకు నాలుగో విడతలో రుణమాఫీ కాలేదని, రుణమాఫీ పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సహకార అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి పరామర్శించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

మనప్రజాప్రతినిధి//మెదక్:మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, వాళ్ళ నాన్న మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబన్ని పర్మశించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి,. ఈ కార్యక్రమంలో,క మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ మొజామిల్, ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మండల యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, సినియర్ నాయకులు కాషాబోయిన శ్రీనివాస్,సంద్రుగు రాజు తదితరులు పాల్గొన్నారు.



# అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతి పత్రం



**-రంగుల శంకర్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతి పత్రం**

**-రాష్ట్ర ఓబీసీ మోర్చా మరియు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో**

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్ :మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ప్రజాదర్బార్ లో గౌరవ అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి గారిని కలిసి జవహర్ నగర్ లో గ్రామకంఠంలో నివసించే వారికి మరియు ఇల్లు కట్టుకున్న అర్హులైన వారికి వెంటనే హౌస్ టాక్స్ తీసుకోవాలి. అది కూడా సరైన డాక్యుమెంట్ చెక్ చేసి వారి పేరు ఆన్లైన్లో వచ్చే విధంగా చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది 2018, 2019 మరియు 2020 వరకు కట్టిన టాక్సుమాన్యువల్గా ఇచ్చిన టాక్స్ రిసిప్స్ ఆన్లైన్లో చేర్చకపోవడం వల్ల కూడా ఓల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీ అని హౌస్ టాక్స్ ఇస్తున్నారు. కనీసం గ్రామ కంఠంలో నివసించే ప్రజలకు మాన్యువల్గా కట్టిన టాక్స్ లో ఆన్లైన్లో రాకపోతే వాటిని వారి పేరుపై ఆన్లైన్లో టాక్సు చేయాలి.అన్ని ఇస్తే రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఎలా సాధ్యపడుతుంది .హౌస్ టాక్స్ లేకపోవడం వల్ల నీటి కనెక్షన్ కూడా ఇవ్వడం లేదు. కావున ఇక్కడ నివసించే వారికి తప్పకుండా హౌస్ టాక్స్ తీసుకోవాలి.హౌస్ టాక్స్ కట్టడం లేట్ అయినచో ప్రతినెల 2% లాగా ఇంట్రెస్ట్ వేయడం దారుణంమేము డంపింగ్ యార్డ్ బాధితులము మాకు ఇక్కడ టాక్స్ తక్కువగా ఉండాలి మరియు ఉచితంగా నల్ల కలెక్షన్లు ఇచ్చి నీటి సరఫరా చేయాలని కూడా కోరుకుంటున్నాము.కావున జవహర్ నగర్ లో నివసించే వారికి ప్రతి ఒక్కరికి ఇంటి టాక్స్ తీసుకోవాలని కోరుకుంటున్నాం ఈ విషయంలో అధికార ప్రభుత్వం బాధ్యత వహించి తక్షణమే స్పందించి సమగ్రమైన విచారణ చేపట్టాలి.లేని ఎడల రాష్ట్ర బిజెపి ఓబీసీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముత్యం సుజాత రాష్ట్ర ఎస్సీ మోర్చా సెక్రటరీ,మహేష్ గౌడ్ సెక్రటరీ, కోస్గి శివ కేశవ్ బిజెపి మాజీ వైస్ ప్రెసిడెంట్, శ్రీనివాస్ గౌడ్, రాహుల్ సింగ్ బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్, మెలై కుమార్, నోముల సాయినాథ్, విగ్నేష్, భాను ప్రకాష్ బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తలూరి దంపతులు ఆదర్శప్రాయం అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి:చిత్తలూరి తంబి ట్రస్ట్ నిర్వాహకులు చిత్తలూరి రాజా, వీరమ్మ దంపతులు ఆదర్శప్రాయులని, వారి కుమారుడిగా చిత్తలూరి ప్రసాద్ కూడా ఉపాధ్యాయ, ప్రజా సేవా కార్యక్రమాల్లో మంచి గుర్తింపు పొందారని ఆశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. ఇటీవల మృతి చెందిన చిత్తలూరి దంపతుల సంస్మరణ సభ ను సోమవారం పట్టణంలోని చిత్తలూరి రాజ వీరా టవర్స్ నందు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా హాజరైనఅశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వమత ప్రార్థనలు నిర్వహించగా సుదర్శనాచార్యులు, సంతోష్ కుమార్, అలమా మౌలానా, మున్వర్ ఖాన్, జాఫర్, మ్యాథ్యుస్, అరుణ్ లు మూడు మతాలకు సంబంధించిన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్తుపల్లిలో చిత్తలూరి కుటుంబానిది పెట్టింది పేరని, వృత్తిరీత్యా ఉపాధ్యాయ రంగంలో రాణిస్తూ, పి ఆర్ టి యు రాష్ట్ర నాయకునిగా సేవలందిస్తూనే, పరోక్షంగా గురుజ్యోతి ఫౌండేషన్, చిత్తూలూరి తంబి వృద్ధాశ్రమం సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటు



ప్రజాసేవపై వారికి ఉన్న మక్కువను చాటుకుంటున్నారని అభినందించారు.ఈ కార్యక్రమానికి హాజరైన పలు రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంతి ఉద్యోగుల సంఘం బాధ్యులు చిత్తలూరి కుటుంబం గురించి మాట్లాడుతూ సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో చిత్తలూరు కుటుంబానిది ప్రత్యేక స్థానమని కొనియాడారు. వారు చేపట్టిన సేవా కార్యక్రమాలే వారికి శ్రీరామ రక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు డాక్టర్ గండికోట రమాకాంత్, మోరిశెట్టి సాంబశివరావు, ఫయాజ్ అలి, ఆర్యవైశ్య సంఘం నాయకులు వందనపు సత్యనారాయణ, సమిషెట్టి శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు ఉడతనేనీ అప్పారావు, రామిశెట్టి సుబ్బారావు, గాదిరెడ్డి సుబ్బారెడ్డి, గ్రాండ్ మౌలాలి, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, టిడిపి నాయకులు పోట్రు రామారావు, సిపిఎం నాయకులు రావుల రాజబాబు, సిపిఐ నాయకులు విజయ్, సిపిఐ ఎం.ఎల్ (ప్రజా పంథా) నాయకులు అమర్లపుడి రాము, గంటా శ్రీను, శరత్, వెంకటరెడ్డి, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు గాదే నరసింహారెడ్డి, సత్యనారాయణ, పి ఆర్ టి యు రాష్ట్ర, జిల్లా, పలు మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

# వై ఎఫ్ ఎస్ ఐ కార్యక్రమం

మనప్రజాప్రతినిది//సిద్దిపేట:స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సిద్దిపేటలో తెలంగాణ ప్రభుత్వం మరియు కళాశాల విద్యా కమిషనర్ సూచనల మేరకు కార్యక్రమం ఏర్పాటు చేయబడినది ఈ కార్యక్రమంలో ఓరియంటేషన్ తర్వాత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి జీవన్ కుమార్ మాట్లాడుతూ 21 వ శతాబ్దపు నైపుణ్యాలతో యువతను శక్తివంతం



చేసే కార్యక్రమం. మారుతున్న ప్రపంచంలో ఎన్నో నూతన ఆవిష్కరణలు వస్తున్నందున వ్యవస్థాపక మనస్తత్వాన్ని పెంపొందించడం ద్వారా, వాటికనుగుణంగా మన మేధస్సుకు నూతన భావజాలాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది మీ ఆలోచన విధానమే మీ భవిష్యత్తు. కాబట్టి మారుతున్న పరిస్థితులను ఆకలింపు చేసుకోవాలి అని యువతకు సూచించారు. వై ఎఫ్ ఎస్ ఐ కన్వీనర్ డాక్టర్ సువర్ణా దేవి మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో నూతనంగా ఆలోచించే వారే సక్సెస్ అవుతారని కాబట్టి మీరంతా నూతన ఆలోచనలతో ముందుకెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, హరి ప్రసాద్ తిరుపతి, బాల్ లక్ష్మి,నాగరాణి, వీణ, సంతోష్, ఉమారాణి విద్యార్థులు పాల్గొన్నారు

# నూతన వధూ-వరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్

మనప్రజాప్రతి నిధి//నల్గొండ:-నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే నూతన వధూ-వరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ -హాలియా పట్టణ కేంద్రం, లక్ష్మీ నరసింహ గార్డెన్నల్గొండ జిల్లా రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి గారి కుమారుడు హేమంత్-అనూహ్య నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూ-వరులను ఆశీర్వదించిన



లినాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవెల్లి విజేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్,ఎడవల్లి మహేందర్ రెడ్డి, నాయకులు చాపల సైదులు, సురభి రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో దుబ్బాక మిరుదొడ్డి పట్టణ విద్యార్థులు సత్తా

మనప్రజాప్రతినిధి//దుబ్బాక:యువర్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ ఫౌండర్ కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ ని ఛాంపియన్షిప్ కప్పుతో అభినందించారు రాష్ట్రస్థాయి ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థులు 10 గోల్డ్ మెడల్స్, 9 సిల్వర్ మెడల్స్, 1 బ్రౌన్జ్ మెడల్ సాధించారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు , అండ్ స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. వరల్డ్ నకాయమ షోటోకన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో



ఆదివారం కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర సాయి ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ ఇన్విటేషన్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు పలు రాష్ట్రాల నుంచి సుమారు 3000 మంది విద్యార్థులు పాల్గొనగా సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణం లచ్చ పేట మోడల్ స్కూల్ ఐశ్వర్య , సిరివెన్నెల,జ్ఞాన శ్రీ, శృతి, రిచిత గోల్డ్ మెడల్స్. సౌమ్య, శ్రీ నిత్య, విహాన్ సిల్వర్ మెడల్స్ . మిరుదొడ్డి మోడల్ మోడల్ స్కూల్ హర్షిత గోల్డ్ మెడల్ దుబ్బాక ఎం పి పి ఎస్ స్కూల్ అక్షిత, భవ్య శ్రీ గోల్డ్ మెడల్స్. అక్షయ, చరణ్ సిల్వర్ సిల్వర్ మెడల్స్, సరస్వతి గ్లోబల్ స్కూల్ అర్చన గోల్డ్ మెడల్, చైతన్య సిల్వర్ మెడల్. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అర్చన సిల్వర్ మెడల్ . జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మనోజ్ తేజ సిల్వర్ మెడల్. గాయత్రి వివేకానంద విద్యాలయం నిశాల్ సిల్వర్ మెడల్. మాస్టర్ మైండ్ స్కూల్ హర్షవర్ధన్ గోల్డ్ మెడల్. ఋషి విద్యాలయం శ్రేయన్స్ బ్రౌన్జ్ మెడల్ సాధించారు. గోల్డ్ మెడల్స్ సిల్వర్ మెడల్స్ బ్రౌన్జ్ మెడల్ సాధించిన విద్యార్థులను అలానే కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ నీ లచ్చ పేట మోడల్ స్కూల్ బుచ్చిబాబు, మిరుదొడ్డి మోడల్ స్కూల్ అర్చన ప్రియదర్శిని, జెడ్ పి హెచ్ ఎండి జమీర్, సరస్వతి గ్లోబల్ స్కూల్ వెంకట్ రెడ్డి అలానే పలు ప్రిన్సిపల్స్ అలానే రెంజుకీ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు మాస్టర్ నగేష్, జనరల్ సెక్రటరీ నవీన్ కుమార్, దూడేల సురేందర్ సుబ్బు అభినందించారు.

# మొద్దు నిద్ర వహించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం

**-కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు కేటాయించింది గుండు సున్నా.**

**-ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి తెలంగాణకు బడ్జెట్లో సాధించింది ఏమీ లేదు.**

**-ముఖ్యమంత్రి, మంత్రులు తెలంగాణ గురించి బడ్జెట్లో నిధులు కేటాయించాలని మొరపెట్టుకున్న మొద్దు నిద్ర వహించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం.**



మనప్రజాప్రతినిధి// అక్బర్ పేట్ భూంపల్లి: అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం దారుణమని తెలిపారు. ఇద్దరు కేంద్ర మంత్రుల ఉండి కూడా రాష్ట్రానికి నిధులను రాబట్టడంలో విఫలమైనారని తెలిపారు. రాష్ట్రంలో ఎనిమిది మంది బిజెపి ఎంపీలను గెలిపిస్తే కూడా వారు కూడా నిధులను తీసుకురావడంలో విఫలమైనారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో ఒక రూపాయి వసూలు చేస్తే తిరిగి తెలంగాణకు 40 పైసలు ఇస్తున్న బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో కూడా అన్యాయం చేసిందని తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు మంత్రులు కేంద్ర ప్రభుత్వానికి అనేక నివేదికల ద్వారా నిధులు కేటాయించాలని, విభజన హామీలు నెరవేర్చాలని తెలిపిన బిజెపి ప్రభుత్వం తెలంగాణపై కక్ష కట్టి నిధులు కేటాయించకపోవడం దారుణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ మర్క పద్మ గౌడ్, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, పల్లె సుధాకర్, కూతురు చందు తదితరులు పాల్గొన్నారు.లిమండల్ రిపోర్టర్ జి మల్లేశం